869) పాది

ప॥ విభుని వినయములు వినవమ్మా నిను- | నభయంబడిగీ నయ్యో తాను ॥

చ ॥ రహస్యమున శ్రీరమణుడు పంపిన | విహారణలేఖలు వినవమ్మా |
అహిపతిశయనంబు అతితాపంబై | బహువేదనకు అగపడెనటగాను ॥

చ॥ ఆదిమపతి నీయడుగుల కెరగిన | వేదాంత రచన వినవమ్మా |
నీదయగానక నిమిషమె యుగమై | ఖేదంబున నలగీనట తాను ॥

చ॥ కింకరుడట నీకినుక సేతలకు(చూపులకు?) | వేంకటపతి గతి వినవమ్మా |
సంకెలేక నీ చనవున జగములు | కొంకకిపుడె చేకొనెనట తాను ॥